# అద్రవ్య నిరూపణము

- ✓ సంయోగ రహితమగునది అద్రవ్యము
- ✓ సత్వరజతమస్సులు ద్రవ్యములు కావు. అవి గుణములు అనగా ద్రవ్య ధర్మములు

1. సత్త్వ
2. రజస్సు
3. తమస్సు
4. శబ్ద
5. స్పర్శ
6. రూప
7. రస
8. గన్ధ
9. సంయోగ
10. శక్తి

## సత్త్వ

- ✓ ప్రకాశము,సుఖము, లాఘవము మున్నగువానికి మూలకారణమును , అతీంద్రియమును, శక్త్యాద్యతిరిక్తమగు అద్రవ్యము

సత్త్వ →
- శుద్ధసత్త్వము → రజస్తమస్సులు లేని ద్రవ్యమునుండునది
- మిశ్రసత్త్వము → రజస్తమస్సులతో గూడియుండునది

## రజః

- ✓ లోభము, ప్రవృత్తి, మున్నగువానికి మూలకారణము అతీద్రియము, శక్త్యాద్యతిరిక్తమగు అద్రవ్యము (లోభము = తనద్రవ్యము ఇంకొకరికి ఇయ్యకుండు స్వభావము) (అశాంతి, స్పృహ మున్నగువానిని కల్గించును)

## తమః

- ✓ ప్రామాదము, మోహము  మున్నగువానికి మూలకారణము అతీద్రియము, శక్త్యాద్యతిరిక్తమగు అద్రవ్యము (ఇది అప్రకాశము, అప్రవృత్తి, స్తబ్ధత మున్నగువానింగూడ జానింపజేయను

## సత్వరజతమస్సులు

- ✓ ప్రకృతియందంతటయును వ్యాపించి యుండును
- ✓ ప్రకృతివశుడగు పురుషునియందును సంబంధించియుండును
- ✓ ప్రళయకాలమున సమముగనుండి , సృష్టికాలమున విషమముగానుండునవి
- ✓ ఈ మూడుగుణములును ఎక్కుతక్కువగానుండి

## సత్వరజతమస్సులు

- సత్త్వగుణము
  - ✓ జ్ఞానరూపము
  - ✓ సుఖమును, మోక్షమును గలిగించును
- రజోగుణము
  - ✓ రాగాద్యాత్మకము దుఃఖాదులను కలిగించును
  - ✓ స్వర్గద్యాముష్మిక ఫలమునిచ్చును
- తమోగుణము
  - ✓ ఆలస్యాదులను కలిగించును
  - ✓ నరకమునకు హేతువు

## శబ్దము

- ✓ అస్మదాదులకు శ్రోత్రగ్రాహ్యమును పంచభూతములయందుండు నదియు శబ్దము

## శబ్దము

### వర్ణాత్మకము

- ✓ 50 అక్షరరూపమగు శబ్దము
- ✓ దేవమనుష్యాదుల తాల్వాది అవయములనంది వెడలును

### అవర్ణాత్మకము

- ✓ భేర్యాదుల వలనజనించిన శబ్దము
- ✓ శ్రోత్రేంద్రియముచే గ్రాహ్యము

## స్పర్శ

- ✓ స్పర్శేంద్రియమునకు మాత్రమే గ్రాహ్యమగు వస్తువునకు విజాతీయముకాని అద్రవ్యము
- ✓ సజాతీయము – అఖిలవస్తుస్పర్శము
- ✓ విజాతీయము – శబ్దరూపాదులు

## స్పర్శ

### శీత

(జలము)

### ఉష్ణ

( తేజస్సు)

### అనుభయ

(పృధివి,వాయువు)

**రూపము**

- ✓ చక్షురింద్రియమునకు మాత్రమే గ్రాహ్యమగు వస్తువునకు విజాతీయముగాని అద్రవ్యము ( ఘటపటాదూలయందలి రూపము)

**రూపము**

| సీత(తెలుపు) | రక్త(ఎరుపు) | పీత(పచ్చ) | కృష్ణ(నలుపు) |
| --- | --- | --- | --- |
| ✓ జలము<br>✓ రజతము<br>✓ శంఖము<br>✓ ముత్తేపుచిప్ప<br>✓ చంద్రుడు | ✓ అగ్ని<br>✓ దాసనపూవు<br>✓ దానిమ్మగింజ<br>✓ మంకెనపూవు<br>✓ పగడము | ✓ బంగారము<br>✓ హరితాళము<br>✓ పసుపు | ✓ నలుపు |

**రూపము**

| భాస్వరరూపము | అభాస్వరరూపము |
| --- | --- |
| ✓ తేజస్సునందు భాస్వరరూపము | ✓ పృధివిసలిలమునందు అభాస్వరరూపము |

**రస**

- ✓ జిహ్వకు మాత్రమే గ్రాహ్యమగు వస్తువునకు విజాతీయముగాని అద్రవ్యము

**రస**

| మధురము (తీయన) | ఆమ్లము (పులుపు) | లవణము (ఉప్పదనము) | కటు (కారము) | కషాయము (ఒగరు) | తిక్తము (చేదు) |
| --- | --- | --- | --- | --- | --- |
| చెరుకు<br>పాలు<br>బెల్లము | మామిడికాయ<br>చింతపండు<br>ఉసిరికాయ | ఉప్పు<br>చవిటి | సొంఠి<br>మిరియాలు<br>ఆవగింజలు | కరకకాయ<br>తాండ్రకాయ<br>మామిడిచిగురు | కింపాకము<br>వేపరసము |

**గంధ**

- ✓ ఘ్రాణకు మాత్రమే గ్రాహ్యమగు వస్తువునకు విజాతీయముగాని అద్రవ్యము
- ✓ ఈ గంధము పృధివియందుమాత్రమే యుండును
- ✓ పంచికరణ ప్రక్రియచే అన్ని భూతములకు ఉండును

**గంధ**

| సురభిగంధము | అసురభిగంధము |
| --- | --- |
| ✓ చందనము<br>✓ కస్తూరి<br>✓ కుంకుమపూవు | |

## సంయోగము

- ✓ ఇవి రెండును కలిసియున్నవి అనుజ్ఞానము దేనివలన కలుగునో అది సంయోగము
- ✓ గంధాదులవలే నొక్కదానియందే నియతమూగ నుండునదికాదు
- ✓ ఒక వస్తువునందే సంయోగము, సంయోగాభావము నుండును. ఒక భాగమున సంయోగము, మరియొక భాగమున సంయోగాభావము నుండును. (వృక్షమునందు కోతి). సమానాధికరణములగుట విరుద్ధము కాదు

## సంయోగము

### కార్యసంయోగము

- ✓ కొన్నివస్తువులలో రెండిటియొక్క ప్రయత్నము వలన జరుగును ( రెండు పిల్లల యుద్ధము)
- ✓ కొన్నిచోట్ల రెండిటిలో నొకదాని ప్రేరణమువలన జరుగును ( డేగవాలుట)
- ✓ కార్యసంయోగము అనిత్యము

### అకార్యసంయోగము

- ✓ విభుద్రవ్యముల సంయోగము (నిత్యద్రవ్యముల సంయోగము)
- ✓ అకార్య సంయోగము నిత్యము

## శక్తి

- ✓ సర్వకారణములకును గారణత్వమును నిర్విహించునట్టి ఒక అద్రవ్య విశేషము
- ✓ శక్తి కలదనుటకు ఆగమము , తర్కము ప్రమాణములు
- ✓ శక్తియున్ననే దాహకత్వము కల్గును, లేనిచో గలుగదు. కావున శక్తిఅను ఒకగుణము కలదు
- ✓ ఆ శక్తి అతీంద్రియము (అయస్కాంతదులందు ఆ శక్తి సుప్రసిద్ధము)

- ✓ ఇతరమతస్థులు 24 గుణములు అంగీకరించిరి
- ✓ రామానుజసిద్ధాంతమున 10 అద్రవ్యములను అంగీకరించిరి.